# LBRCE IEEE STUDENT BRANCH

Report on
Awareness Program on
**"Placement linked skill development courses"**

Event Type : Guest Lecture

Date / Duration : 12-10-2018 & 1 hour

Resource Person : Mr.D.Vijay Kumar, Director, Sreeyam Group

Mr.T.Anil Kumar, Project, Manager, Sreeyam Group

Name of Coordinator : Mr. P. Deepak Reddy & Mr.K.Naga Linga Chary

Target Audience : Students of all departments of B.Tech, M.Tech, MBA & MCA.

Total no of Participants: 800+

**Objective of the event:** To make students learn to identify the contemporary areas & acquire skills on IOT, AI, Big data, Solar.
**Outcome of event :** Students understand the importance on placement skill development in new courses
**Description / Report on Event:** The following topics covered in this program

- Placement linked skill development in new courses
- Work on live projects
- Acquire skills on IOT, AI, Big data, Solar
- Conducting events through APSSDC

.

**Feedback / Suggestions :**
Students are expressed their opinion in a positive way and overall the lecture given by the resource persons is good.

Photographs










Paper Clippings

సాక్షి - 13/10/18

# స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన





సదస్సుకు హాజరైన ప్రతినిధులు

మైలవరం: విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి టి.అనిల్‌కుమార్ తెలిపారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీయాం సాఫ్ట్ సొల్యూషన్స్ సంస్థ సౌజన్యంతో ఏపీ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునిక కోర్సులైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఐవోటీ, బిగ్ డాటా వంటి కోర్సులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు జి. శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ ఉమావాణి, శ్రీయాం సాఫ్ట్ సొల్యూషన్స్ ఇన్‌చార్జి కోయ సుధ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈనాడు - 13/10/18

# శిక్షణతో నైపుణ్యాభివృద్ధి



మాట్లాడుతున్న టి.అనిల్‌కుమార్

**మైలవరం, న్యూస్ టుడే:** విద్యార్థులు శిక్షణతో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని శ్రీయాం సాఫ్ట్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు టి.అనిల్‌కుమార్, విజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో వృత్తి విద్యాకోర్సులు చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ వాతావరణంలో ఆధునిక కోర్సులను నేర్చుకోవాలని చెప్పారు. ఐఓటీ, బిగ్‌డాటా తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ కె.అప్పారావు, హెచ్ఓడీ ఉమావాణి, సంస్థ ఇన్‌చార్జి కె.సుధ తదితరులు పాల్గొన్నారు.

LAKIREDDY BALIREDDY COLLEGE OF ENGG
CENTRAL LIBRARY

ఆంధ్రభూమి - 13/10/18

# నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు

మైలవరం, అక్టోబర్ 12: నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని శ్రీయాం సాఫ్ట్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు టి అనిల్ కుమార్, విజయ్‌లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్, శ్రీయాం సాఫ్ట్ సొల్యూషన్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పలు అంశాలలో శిక్షణ ఇచ్చి వారిలోని నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో తమ సంస్థలు పని చేస్తున్నాయని వారు వెల్లడించారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో వారు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా ఏపిలో కార్యక్రమాలు అమలవుతున్నదీ, ఆ కార్యక్రమాలలో శిక్షణ ఏ విధంగా పొందాలి, వాటి ద్వారా ఉద్యోగావకాశాలు ఎలా సంపాదించుకోవాలి అనే అంశాలను విశదీకరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాధారణ కోర్సులు చేస్తే వచ్చే ఫలితాలు స్వల్పంగా ఉంటాయని వీటికి తోడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో కూడిన నూతన కోర్సులను నేర్చుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని వారు ఉద్బోధించారు. తమ సంస్థల ద్వారా ఆధునిక కోర్సులయిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఐఓటి, బిగ్ డాటా వంటి వాటి గురించి విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అపారమైన అవకాశాలున్నాయని, ప్రతిభతో వాటిని అందుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ కె అప్పారావు, ఈఈఈ విభాగాధిపతి ఉమావాణి, శ్రీయాం సాఫ్ట్ సొల్యూషన్స్ కృష్ణా జిల్లా ఇన్‌చార్జ్ కోయ సుధ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనిల్‌కుమార్

# నైపుణ్యాన్ని పెంచుకుంటే.. ఉపాధి అవకాశాలు

**మైలవరం, అక్టోబర్ 12 (ప్రభ న్యూస్) :** విద్యార్థులు తమలో వున్న నైపుణ్యాన్ని పెంపొందించుకుంటేనే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని శ్రీయామ్ సాఫ్ట్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు పి అనిల్‌కువూర్, విజయ్‌లు వివరించారు. శుక్రవారం స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు శిక్షణ ద్వారా నైపుణ్యాన్ని అభివృద్ధి పర్చే వారికి ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై అనిల్‌కుమార్, విజయ్‌లు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ధీటుగా ఎదగాలని సూచించారు. సాధారణ కోర్సులు కాకుండా ఉపాధి అవకాశాలు వుండే కోర్సులను ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రసిడెంట్ జి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె అప్పారావు, ట్రిపుల్ ఇ హెచ్‌ఓడి ఉమావాణి, స్థానిక శ్రీయామ్ సాఫ్ట్ ఇన్‌చార్జ్ కోయ సుధ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆంధ్ర ప్రభ - 13/10/18